## గజ్వేల్ బార్ అసోసియేషన్ 2026-2027 లో కోశాధికారి గా రాయవరం చీర్ల అశోక్ ఏకగ్రీవంగా ఎన్నిక..



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** గజ్వేల్ నియోజకవర్గం కుకునూరు పల్లి మండలం గజ్వేల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో రాయవరం చిర్ల అశోక్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు.గతంలో 2024- 2025 మరియు 2025-2026 కాలానికి బార్ అసోసియేషన్ కార్యనిర్వాహక సభ్యుడిగా (జుఇవఎట్‌అజవ వీవఎవతీ-2) సేవలు అందించిన అశోక్, ఇప్పుడు కోశాధికారిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా చీర్ల అశోక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న గజ్వేల్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులకు, సహచర మిత్రులకు మరియు జూనియర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తన తల్లిదండ్రులు చీర్ల కాలవ్వ - ఐలయ్యల ఆశీస్సులతో, అందరి సహకారంతో అసోసియేషన్ ఆర్థిక వ్యవహారాలను పారదర్శకంగా నిర్వహిస్తానని, సభ్యుల సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. అశోక్ ఎన్నిక పట్ల తోటి న్యాయవాదులు, రాయవరం గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,మేడ్చల్ ప్రజలకు శ్రీ రామ నవమి పర్వదిన శుభాకాంక్షలు..మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ..!



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్,** శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ ఈ ఉగాది పండుగ మీ జీవితాలలో సరికొత్త కాంతి నింపాలని, అన్ని వర్గాల ప్రజలు పాడి పంటలతో,సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శ్రీ రామ నవమి పర్వదిన శుభసందర్భంగా సుఖ-సంతోషాలు,ఆరోగ్యం,ఐశ్వర్యం ఎల్లప్పుడూ మీ ఇంట నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ శ్రీ రామ నవమి పండుగ కొత్త ఆశలు,కొత్త ఉత్సాహం, కొత్త విజయాలు మీ జీవితాల్లోకి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ మీకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మీ జీవితాలు సుఖసంతోషాలతో నిండాలని కోరుకుంటూ మున్సిపల్ కార్పొరేషన్, ప్రజా ప్రతినిధులకు,అధికారులకు, పురప్రముఖులకు నాయకులకు కార్యకర్తలకు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా,పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ప్రజలందరికీ మిత్రులకు శ్రేయోభిలాషులకు, శ్రీ రామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపుతూ ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.. తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఈ శ్రీ రామ నవమి పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ కోరుకున్నారు..

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

### టెంకాయ కొట్టి ప్రారంభించిన ఉప సర్పంచ్ మౌలానా



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ 26 మార్చ్** చౌటకూర్ మండలంలోని తాడు దాన్ పల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి రూ 10. లక్షల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ మౌలానా గ్రామ శాఖ అధ్యక్షుడు మక్సుధలి కాశీనాథం, వార్డ్ మెంబర్లు అంజలి, జయమ్మ రసూల్ బాలరాజ్ నాయకులు ఎస్సాన్ పాషా మున్వర్ అలీ అహ్మద్ పాషా, ఖయ్యూం రుక్మద్దీన్ కాజా రోడ్డు కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పై తగిన పరిష్కారం కోసం పర్యటించినా మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ గౌడ్ సి ఐ రాజు.



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రాష్ డ్రైవింగ్ మరియు స్పీడ్ డ్రైవింగ్ ను కంట్రోల్ చేయడానికి స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని మరియు ఎన్ ఎఫ్ సీ రోడ్ గణేష్ టీ పాయింట్ వద్ద ఉన్న యూ టర్న్ మూసేయాలని స్థానికుల అభ్యర్థన మేరకు కుషాయిగూడ సిఐ రాజు మరియు సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాలను మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి.సందర్శించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మార్చి 28 చలో హైదరాబాద్ జయప్రదం చేయండి!!

### అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ.18,000/లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి!! ఇతర సమస్యల పరిష్కారం కోసం చీఎవీ ఎన్ హెచ్ ఎం కు సరిపడా నిధులు కేటాయించాలి. !! పారితోషికాలు ప్రతి నెల చెల్లించాలి!!

### ఎం.రేవతి కళ్యాణి కార్యదర్శి తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులున్నారు. నేటికి వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం గ్యారెంటీ ఫిక్సిడ్ వేతనం కూడా ఇప్పటివరకు నిర్ణయం చేయలేదు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటింది. ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అయినా నేటికి వేతనాలు పెంచలేదు. 50 లక్షల ఇన్సూరెన్స్, 50వేల మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినా, ఇంకా అమలు చేయటం లేదు. పి.ఆర్.సి. ఎరియర్స్, లెప్రసీ, పాల్సెపోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉంటున్నాయి. వీటికి తోడు పారితోషికాలు కూడా ప్రతి నెలా రావటం లేదు. దీంతో ఆశా వర్కర్లు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇంకా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి. వీటన్నింటినీ పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో( చీఎవీ ) ఎన్ హెచ్ ఎం స్కీం కు నిధులు. పెంచాలని ఆశా వర్కర్లు కోరుతు ఈనెల 28 దిన చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని కోరారు. తరువాత ఆశ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు 20 సంవత్సరాలగా పారితోషకాలతో అనేక ఇబ్బందులు పడుతుంటే ఎలక్షన్ టైం లో ప్రతి పార్టీ వాళ్లు హామీలు ఇచ్చేసి మేనిఫెస్టోలో పెట్టేసి డప్పు కొట్టడం తప్పితే అమలులో ఏది ఫిక్స్ వేతనం ఈఎస్ఐ ,పిఎఫ్, గ్రాడ్యుటీ, ప్రమాద బీమా ఏ ఒక్క సౌకర్యాన్ని కూడా ఇంతవరకు ఏ ఒక్క గవర్నమెంట్ ఆశా వర్కర్లకు చేయలేకపోవడం ప్రజాస్వామ్యానికే మచ్చ కాబట్టి ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పటికైనా ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తిస్తూ వాళ్ల మేనిఫెస్టోలో పెట్టిన 18000 ఫిక్స్ వేతనం అమలు చేయాలని లేకుంటే ఆశా వర్కర్లు పని బంద్ చేసి నిరవధిక సమ్మెకు దిగుతారని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు 28వ తారీకున జరగనున్న లో హైదరాబాద్ ప్రోగ్రాం విజయవంతం చేయాలని కోరారు.

## నాగారం డివిజన్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ఆర్టిజన్ ఎంప్లాయిస్ జెయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన..





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చెల్ జిల్లా కీసర లో ఎన్నో ఏళ్లుగా విద్యుత్ శాఖలో ఆర్టిసన్లుగా పనిచేస్తూ అధికారులు చేయలేని పనులు కూడా తమ భుజాల పైన వేసుకొని రేయి పగలు తేడా లేకుండా కష్టపడుతూ ప్రజలకు సేవలు అందిస్తున్న తమకు అన్యాయం జరుగుతుందంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారంలోని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట ఆర్టిసన్ లు ధర్నాకు దిగారు, గత ప్రభుత్వం మాయమాటలతో తమకు అన్యాయం చేసిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆర్టిసన్ విద్యాహరతను బట్టి కన్వర్షన్ చేయాలి,ఏపీ ఎస్ ఈ బి రూల్స్ అమలు చేయాలి,అర్హత గలవారిని ఆర్టిసన్ లుగా గుర్తించాలి, ఎస్ పి డి సి ఎల్, ఎన్ పి డి సి ఎల్ పరిధిలో పని చేస్తున్న అన్ మెన్ కార్మికులను ఆర్టిసన్ లు గా గుర్తించడం,పి సి రెట్ కార్మికులను జీవో నెం 11 ప్రకారం 30 రోజుల పనిదినాలు కనీస వేతనాలు కల్పించడం వంటి పలు డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ జేఏసీ చైర్మన్ ఎం డి జహంగీర్,కన్వీనర్ శాగంటి సత్యం, కో ఛైర్మెన్ ఆంజనేయులు, కో కన్వీనర్ రామస్వామి,ఆర్టిసన్ లు ఇందిరా,సంగీత,రమేష్, ఆశా,సయ్యద్ అజీముద్దీన్,రాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నో ఏళ్లుగా విద్యుత్ శాఖలో ఆర్టిసన్లుగా పనిచేస్తూ అధికారులు చేయలేని పనులు కూడా తమ భుజాల పైన వేసుకొని రేయి పగలు తేడా లేకుండా కష్టపడుతూ ప్రజలకు సేవలు అందిస్తున్న తమకు అన్యాయం జరుగుతుందంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారంలోని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట ఆర్టిసన్ లు ధర్నాకు దిగారు, గత ప్రభుత్వం మాయమాటలతో తమకు అన్యాయం చేసిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆర్టిసన్ విద్యాహరతను బట్టి కన్వర్షన్ చేయాలి,ఏపీ ఎస్ ఈ బి రూల్స్ అమలు చేయాలి,అర్హత గలవారిని ఆర్టిసన్ లుగా గుర్తించాలి, ఎస్ పి డి సి ఎల్, ఎన్ పి డి సి ఎల్ పరిధిలో పని చేస్తున్న అన్ మెన్ కార్మికులను ఆర్టిసన్ లు గా గుర్తించడం,పి సి రెట్ కార్మికులను జీవో నెం 11 ప్రకారం 30 రోజుల పనిదినాలు కనీస వేతనాలు కల్పించడం వంటి పలు డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ జేఏసీ చైర్మన్ ఎం డి జహంగీర్,కన్వీనర్ శాగంటి సత్యం, కో ఛైర్మెన్ ఆంజనేయులు, కో కన్వీనర్ రామస్వామి,ఆర్టిసన్ లు ఇందిరా,సంగీత,రమేష్, ఆశా,సయ్యద్ అజీముద్దీన్,రాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కీసర స్ఫూర్తి కాలేజ్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించినా సి ఐ ఆంజనేయులు..





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని స్ఫూర్తి కాలేజీ, కీసరలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఇన్స్పెక్టర్ అర్కపల్లి ఆంజనేయులు నిర్వహించగా, సి. హెచ్. హరిప్రసాద్ బి. నాగరాజు , కీసర స్ఫూర్తి కాలేజ్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ,ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయకూడదు రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ఎంత ప్రమాదకరమో వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

